నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 15-12-2023 పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ఇండస్ ఆస్పత్రిలో
# అగ్ని ప్రమాదం

### 40 మంది రోగులు సేఫ్
### సంఘటనపై సీరియస్ అయిన యంత్రాంగం
### విచారణకు ఆదేశించిన కలెక్టర్ మల్లిఖార్జున




**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్ :** విశాఖ జగదాంబ జంక్షన్ దరి ఇండస్ ఆస్పత్రిలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రమాదం లేకపోయినా సంఘటన మాత్రం జిల్లా యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించింది. కేజీహెచ్ దిగువ ప్రాంతంలో ఉండడం, పేరొందిన జగదాంబ జంక్షన్ కావడంతో సంఘటన దావానంలా వ్యాపించింది. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించడంతో భారీ ముప్పు తప్పినట్టయ్యింది. అన్ని విభాగాలు ఏక కాలంలో స్పందించడంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఆస్పత్రిలోని మొదటి అంతస్తు ఆపరేషన్ థియేటర్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మిగిలిన అంతస్తులకు దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో ఆస్పత్రిలోని రోగులు, వారి బంధువులు మిగతా 2లో



# కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### ➤అధికారంలోకి రాగానే కార్యాచరణ మొదలు పెట్టాం ➤గత పాలకులకు పేదల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ➤పవన్ కన్నా బర్రెలక్క ఎంతో బెటర్:ముఖ్యమంత్రి జగన్

**శ్రీకాకుళం, డిసెంబర్ 14 మేజర్‌న్యూస్:**ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్కరోజులో వచ్చింది కాదని.. గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని.. పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కుప్పం నియోజవర్గానికి కూడా నీరు అందించలేదని, సొంత నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబుకు ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సీఎం దుయ్యబట్టారు.శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్-200





పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సీఎం జగన్.. గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజల ధార ప్రాజెక్టును ప్రారంభించి, జాతికి అంకితం చేశారు.ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, "ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తులు మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్.. బాబు ఇంకో పార్ట్‌నర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు" అని సీఎం ఎద్దేవా చేశారు."విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి మిగతా 2లో



## జగన్ ప్రవేశపెట్టే
# ప్రతి స్కీంలో స్కాం ఉంది



నక్కపల్లి, డిసెంబర్ 14 మేజర్‌న్యూస్: అకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో గురువారం నాడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా కట్టుపాలెం, సోమలింగ పాలెం గ్రామస్తులు నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకు న్నారు. దీంతో ఏపీ ప్రభుత్వంపై నారా లోకేష్ తీవ్ర విమర్శలు చేశారు. గత ప్రభుత్వం నీరు-చెట్టు పథకం ద్వారా పంటకాలువలు, చెరువుల పూడిక మిగతా 2లో

## రుషికొండలో అక్రమాలపై హైకోర్టులో అనుబంధ పిటిషన్



**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్ :** రుషికొండలో అక్రమాలపై హైకోర్ట్‌లో అనుబంధ పిటిషన్ దాఖలైంది. పరిశీలనకు వచ్చిన కమిటీకి అక్రమాలపై పిటిషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ విశాఖ జన సేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తరపున పిటిషన్ దాఖలైంది. కమిటీ పర్యటన పూర్తయిందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. వెంటనే మూర్తి యాదవ్ ఇచ్చిన నివేదికను కమిటీకి పంపాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. రుషికొండలో తవ్విన దెబ్రిస్‌ను సముద్రంలో వేయడం సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. సీఆర్‌జెడ్ పరిధిలో భూగర్భ జలాలు వినియోగం కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని మూర్తి యాదవ్ పేర్కొన్నారు. అక్రమాలు అన్నింటినీ మూర్తి యాదవ్ సాక్ష్యాధారాలతో సహా కోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను వెంటనే కమిటీకి పంపాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాదికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# వైభవంగా మార్గశిర మాస ఉత్సవాల



## తొలి లక్ష్మివారం పూజలు

విశాఖపట్నం, డిసెంబర్ 14: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వార్షిక మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకొని గురువారం అమ్మవారి దేవస్థానంలో ప్రథమ లక్ష్మివారం పూజ లు ఎంతో వైభవంగా ప్రారంభమ య్యాయి, అర్చకుల వేదమంత్రాలు నడుమ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మొదటి లక్ష్మివారం వారం పూజలు ఘనంగా ప్రారంభిం చారు. అనంతరం అమ్మవారికి సహస్రనామార్చన అభిషేక పూజలు చేశారు. అమ్మవారిని స్వర్ణభరణ అలంకారంతో అలంకరించగా పుష్పమాలతో పూజించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రథమ లక్ష్మివారం పూజలకు భక్తులు తండోపతండాలుగా విచ్చేశారు. పూజా కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం, సభ్యులు, దేవస్థానం ఈవో శిరీష, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



# మధుపాడలో జనసేన జోరు,
# లోకం మాధవికీ పూర్తి మద్దతు తెలిపిన ప్రజలు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 14,మేజర్‌న్యూస్:**నెల్లిమర్ల నియోజకవర్గం మధుపాడ, సతివాడ కల్లలు గ్రామాలలో నెలిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి లోకం మాధవి ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమం లో గ్రామ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుంటూ జనసేన సిద్ధాంతాలు , మ్యానిఫెస్టోని గురువారం వివరించారు.వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వ స్థాపన కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలు వాళ్ళ యొక్క సమస్యలు తెలియజేస్తూ ప్రభుత్వాలు మారిన మాకు రోడ్డు వేయటం లేదని కనీసం వీధి దీపాలు కూడా లేవని ఈ సమస్యని ఎవరికి చెప్పాలో తెలియక అయోమయ స్థితిలో, ప్రస్తుతం ఉన్న నాయకులకు మా ఊరు ఒకటి ఉంది అని కూడా గుర్తించటం లేదన్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ అధికారులు కానీ నాయకులు కానీ మా ఊరికి వచ్చి మా సమస్యలు తెలుసుకోలేదు మరియు ఎటువంటి ఉపయోగకరమైన వసతులు కల్పించలేదని గ్రామ ప్రజలు లోకం మాధవి దగ్గర వాపోయారు. అదేవిధంగా సత్తి వాడకల్లాలలో శ్రీమతి లోకం మాధవి రైతులతో చర్చించడం జరిగింది. వాళ్లకు జరిగిన పంట నష్టం మరియు రైతు కష్టాలు వాళ్ల సాధక బాధకాలు గురించి మిగతా 2లో

## గృహ నిర్మాణంలో
# జిల్లాకు ప్రథమ స్థానం




పార్వతీపురం,డిసెంబర్ 14,(మేజర్‌న్యూస్) రాష్ట్రంలో గృహ నిర్మాణ పనుల్లో పార్వతిపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జై న్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించి పలు పథకాల అమలుతీరుపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంలో అజయ్ జైన్ మాట్లాడుతూ మొదటి నుండి మన్యం జిల్లా గృహ నిర్మాణంలో ముందు భాగంలో ఉందని ఇదే తీరు ఇక మీదట కూడా కొనసాగించాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్మాన్ పథకంలో భాగంగా పి వి టి జి లకు ఇల్లు మంజూరుకు ఆదేశాలు ఉన్నాయని నిలువ నీడలేని నిరుపేదలను గుర్తించి పథకం వారి దరిచేరే విధంగా అధికారులు చర్యలు మిగతా 2లో

## ఆడుదాం ఆంధ్రలో ప్రతి
# క్రీడాకారుడు పాల్గొవాలి

### -క్రీడలతో నూతనోత్తేజం లభిస్తుంది
### -ట్రయిల్ మ్యాచ్ లో పిలుపునిచ్చిన డిఎల్డిఓ ఆర్. పూర్ణిమాదేవి

**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయ స్థాయిలో నేటి నుండి ప్రారంభమవుతున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటులో ప్రతి క్రీడాకారుడు పాల్గొని విజయవంతం చేయాలని డి.ఎల్.డి.ఓ ఆర్.పూర్ణిమా దేవి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర ట్రయిల్ మ్యాచ్ డి.ఎస్.డి.ఓ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని టాస్ వేసి వాలీబాల్ ట్రయిల్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ స్థాయిలో ఉండే క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని అందించే దిశగా ఈ క్రీడలు ప్రారంభంకానున్నట్లు చెప్పారు. తద్వారా 15 ఏళ్ళ నిండి గ్రామీణ స్థాయిలో ఉండే ప్రతి మిగతా 2లో



# కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారు" అంటూ సీఎం ధ్వజమెత్తారు."ఉద్దానం అంటే ఉద్యానవనం అని అర్థం. ఉద్దానం ప్రజల బాధను పాదయాత్రలో చూశాను. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచి నీటి కోసం రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అత్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం" అని సీఎం పేర్కొన్నారు.కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సీఎం అన్నారు.పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇదీ అని గమనించాలి. సీఎం జగన్ ఏమన్నారంటే. ఈ చంద్రబాబు నాయుడు గారికి పేద ప్రజలంటే లెక్కే లేదు. తన సొంత నియోజకవర్గం కుప్పానికి గతంలో ఎప్పుడూ కూడా నీరివ్వని చరిత్ర లేదు. కుప్పానికి నీళ్లు ఇవ్వాలన్నా కూడా మళ్లీ అది జరిగేది మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే. మరి సొంత నియోజకవర్గం, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గాన్నే పట్టించుకోని ఈ వ్యక్తికి ఉత్తరాంధ్రపై ఏం ప్రేమ ఉంటుంది? ఉద్దానం మీద ఏం మమకారం ఉంటుంది ఆలోచన చేయాలి. ఇలా ఏ ఒక్కరి మీద కూడా మానవత్వం గానీ, మమకారం గానీ చూపించని ఈ చంద్రబాబు 45 సంవత్సరాలు తన రాజకీయ జీవితం తర్వాత కూడా మూడు సార్లు తాను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన తర్వాత కూడా తన పేరు చెబితే ఈ మంచి జరిగింది అని చెప్పి చెప్పుకొనే దానికి ఒక్క మంచిపనీ లేదు. తన హయాంలో ఈ మంచి స్కీమ్ చేశాను, ఈ మంచి స్కీమ్ తీసుకురావడం వల్ల ప్రజలకు మంచి జరిగింది అని చెప్పుకొనే దానికి ఒక్క స్కీమ్ కూడా లేని పరిస్థితి. తాను ఇస్తే ఆ మాట మీద తాను నిలబడ్డానని, మాట కోసం ఎంతదాకైనా పోయానని, నిలబెట్టుకున్నానని కనీసం చెప్పుకోనేందుకు ఒక్క విషయం అయినా లేదు. ఇలాంటివారు ఎన్నికలు వచ్చే సరికి పొత్తుల మీద, ఎత్తుల మీద, జిత్తుల మీద, కుయుక్తుల మీద బతుకుతూ ఆధారపడతాడు. ఈ పెద్దమనిషి మరో వ్యక్తి మీద కూడా ఆధారపడతాడు. ఒక దత్తపుత్రుడిగా యాక్టర్ను పెట్టుకొని డ్రామాలు ఆడతారు. ఈ దత్తపుత్రుడు ఎవరంటే, ఎలాంటి వాడు అంటే.. మొన్న తెలంగాణలో తాను పోటీ పెట్టాడు. అభ్యర్థులను నిలబెడితే, తెలంగాణలో అన్నమాటలు వింటే ఆశ్చర్యం అనిపించింది. తెలంగాణలో తాను పుట్టనందుకు తెగ బాధపడిపోతున్నానంటాడు. తన దురదృష్టం అంటాడు. ఇలాంటి వ్యక్తి, ఇలాంటి డైలాగులు కొట్టిన నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్.. ఈ పెద్దమనిషి చంద్రబాబుకు ఇంకొక పార్టనర్. ఈ పెద్ద మనిషి ఆంధ్రా పాలకులను చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు ఈ ప్యాకేజ్ స్టార్, ఈ మ్యారేజ్ స్టార్. ఆంధ్ర రాష్ట్రానికి వ్యతిరేకంగా కొట్టిన ఇన్నిన్ని డైలాగులకు ఆయన పడిన ఓట్లు ఎన్నో తెలుసా? చివరికి ఇండిపెండెంట్గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా ఈ దత్తపుత్రుడికి రాలేదు. డిపాజిట్లు కూడా రాలేదు. ఈ పెద్దమనిషికి చంద్రబాబు ప్రయోజనవర్గం ఉంది తప్ప, ఆంధ్ర రాష్ట్రంపై ప్రేమే లేదు. సొంత నియోజకవర్గం లేదు. వీరిద్దరూ కలిసి 2014 నుంచి 2019 మధ్య ఎన్నికల్లో కలిసి వచ్చారు. 2014-2019 మధ్య ఈ ఉద్దానం ప్రాంతానికి మంచి నీరు ఇవ్వడం ఎలా అని కనీసం ఆలోచన అయినా చేశారా అంటే అదీ లేదు. కనీసం ఉద్దానం ప్రాంతం ఇంత దారుణంగా ఉంది, ఇక్కడ కిడ్నీ రీసెర్చ్, ఆస్పత్రి నిర్మించారా అంటే అది కూడా లేదు. వీళ్ల బాబు అధికారంలో ఉండగా ఉత్తరాంధ్రకు చేసిన మంచీ లేదు. ప్రతి పక్షంలో ఉండి కూడా వాళ్లు ఉత్తరాంధ్రకు చేయని ద్రోహం కూడా లేదు. రాష్ట్రంలో అతిపెద్ద నగరమైన విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తాం అని మీ బిడ్డ అంటే ప్రతిపక్షంలో ఉండి అడ్డుకుంటున్న దుర్మార్గం వీరిది ఉత్తరాంధ్రలో ఒక బిల్డింగ్ కట్టినా వీళ్లు ఏడుస్తాడు. మీ బిడ్డ నాలుగు ఆఫీసులు పెట్టినా ఏడుస్తారు. సీఎంగా నేను ఇక్కడికి వచ్చి ఉంటానన్నా ఏడుస్తారు. ఈ ప్రాంతంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, పోర్టు వస్తుందన్నా ఏడుస్తారు. ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజీలు, రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామంటే ఏడుస్తారు. ఈ ఏడుపంతా వేరే రాష్ట్రంలో శాశ్వత నివాసం అక్కడ ఉంటూ ఒక దొంగల ముఠాగా తయారయ్యారు. ఓ చంద్రబాబు ఓ రామోజీరావు, దత్తపుత్రుడు, రాధాకృష్ణ, టీవీ5 వీళ్లంతా ఒక దొంగల ముఠాగా తయారై మనమీద పడి ఏడుస్తుంటారు. వీళ్లలో ఎవరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. వీళ్లంతా ఉండేది హైదరాబాద్‌లో.. ఇటువంటి నాన్ లోకల్స్ అంతా కూడా అక్కడుంటారు. కానీ మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ఏం చేయాలి? ఎక్కడ ఉండాలి? మన రాజధానులు ఎక్కడ ఉండాలి అని ఈ నాన్ లోకల్స్ వేరే రాష్ట్రంలో ఉంటూ వాళ్లు నిర్ణయిస్తామని మనకు చెబుతారు. దానికి తగ్గట్టుగా ఈనాడులో పెద్ద పెద్ద అక్షరాలు రాస్తారు, ఈటీవీ, టీవీ5, ఏబీఎన్, చంద్రబాబు, దత్తపుత్రుడు.. ఇవే కథలు.. రోజూ ఈ డ్రామాలు. వీళ్లలో ఏ ఒక్కరూ ఆంధ్ర రాష్ట్రంలో ఉండరు. ఈ నాన్ లోకల్స్ చెప్పినట్లు ఆంధ్ర రాష్ట్రంలో ఉండాలట. నేనుచెప్పిన విషయాలు ఆలోచన చేయాలి. అధికారం పోయినందుకు వీళ్లకు ఏడుపు, వారు ఏనాడూ ఇవ్వని విధంగా ఇంటింటికీ పెన్షన్ ఇస్తుంటే కూడా ఏడుపు. వారి హయాంలో ఇచ్చిన వెయ్యి పింఛన్ మనం 2250తో ప్రారంభించి ఏకంగా 3 వేలు చేస్తుంటే ఏడుపు. వారి హయాంలో విచ్చలవిడి దోపిడీని అరికట్టి, జన్మభూమి కమిటీలు రద్దు చేసి ప్రతి గ్రామంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ తెచ్చి ప్రతి పేద వాడికీ తోడుగా ఉండి నడిపిస్తుంటే ఏడుపు. వారు ఇవ్వని విధంగా, ఏకంగా మీ బిడ్డ ప్రభుత్వంలో 2.10 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ ఇచ్చినందుకు ఏడుపు వారి ఐదేళ్ల పాలనలో నష్టపోయిన రైతన్నకు మీ బిడ్డ హయాంలో వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ, ఆర్బీకే వ్యవస్థ, పగటిపూటే నాణ్యమైన ఉచిత విద్యుత్, ఉచిత బీమా, సకాలంలో ఇన్ పుట్ సబ్సిడీ.. ఇవన్నీ రైతన్నకు మీ బిడ్డ అందిస్తున్నందుకు వీరంతా ఏడుపు. అక్కచెల్లెమ్మల్ని, పొదుపు సంఘాల్ని నిలువునా ముంచేసిన ఈ బాబుకు, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, జగనన్న అమ్మ ఒడి.. ఇవన్నీ కూడా పార్టీలు కూడా చూడకుండా మీ బిడ్డకు గతంలో ఓటు వేశారా లేదా అన్నది చూడకుండా ప్రతి అక్కచెల్లెమ్మకు మంచి చేయాలని అడుగులు వేస్తుంటే ఏడుపు. ఐదేళ్లు వాళ్లు అధికారంలో ఉండి కూడా కనీసం పేద వాడికి ఒక సెంటు ఇంటి స్థలం కూడా ఇవ్వలేదు నా అక్కచెల్లెమ్మలకు ఇళ్లు ఉండాలి, లక్షాధికారులు కావాలని తపన పడుతూ 31 లక్షల ఇంటి పట్టాలు వారి చేతిలో పెడితే ఏడుపు. ఏకంగా 22 లక్షల ఇళ్లు మీ బిడ్డ కట్టిస్తుంటే ఏడుపు. పేద పిల్లల బతుకులు మారాలి, వారి కుటుంబాల బతుకులు మారాలి, పేద పిల్లలు వెళ్తున్న గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీషు మీడియం చదువులు తీసుకొస్తే ఏడుపు గోరుముద్ద, నాడు-నేడు కార్యక్రమాలు గవర్నమెంట్ బడుల్లో పెడితే ఏడుపు. 6వ తరగతి, ఆ పై తరగతుల పిల్లలకు, ప్రతి క్లాస్ రూమ్ డిజిటలైజ్ చేస్తూ ఐఎఫ్‌పీ ప్యానల్స్ తెస్తే ఏడుపు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్స్ ఇస్తే కూడా ఏడుపు. ఏకంగా 35 లక్షల ఎకరాలు హక్కులేని భూములకు, అసైన్డ్ భూముల మీద పేదవాడికి సర్వ హక్కులు మీ బిడ్డ కల్పిస్తే ఏడుపు. 2014-19 మధ్య వాళ్లు అధికారంలో ఉన్నారు. మేనిఫెస్టోలో 10 శాతం వాగ్దానాలు కూడా అమలు చేయని వీరు.. మీ బిడ్డ ఎన్నికల మేనిఫెస్టోను తెచ్చి ఖురాన్, భగవద్గీత, బైబిల్ గా భావిస్తూ 99 శాతం హామీలను అమలు చేస్తే ఏడుపు. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం మాత్రమే తెలిసిన ఈ చంద్రబాబు. బటన్ ఎలా నొక్కాలో తెలియని ఈ చంద్రబాబు. మీ బిడ్డ హయాంలో ఏకంగా 2.40 లక్షల కోట్లు మీ బిడ్డ హయాంలో నేరుగా బటన్ నొక్కుతున్నాడు. ఎక్కడా లంచాలు లేవు. వివక్ష లేదు. నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నా ఏడుపే ఏడుపు. మరో 1.70 లక్షల కోట్లు నాన్ డీబీటీగా పేద వారి కోసం ఇస్తున్నా కూడా ఏడుపే ఏడుపు. ఈ ఏడుపులన్నింటినీ కూడా కేవలం మరో మూడు నెలలు భరించండి. ఈ క్యాన్సర్ గడ్డల్ని, వచ్చే ఎన్నికల్లో పూర్తిగా తొలగించండి అని తెలియజేస్తున్నా. ఇటువంటి నాన్ లోకల్స్ అంతా, పేదల వ్యతిరేకులంతా, పెత్తందార్లంతా కూడా శాశ్వతంగా మన రాష్ట్రం వైపు కన్నెత్తి చూడకుండా తీర్పు ఇవ్వాలని మిమ్మల్నందరినీ సవినయంగా కోరుతున్నా. రాబోయే రోజుల్లో ఇంకా అబద్ధాలు ఎక్కువ అవుతాయి, మోసాలు ఎక్కువ అవుతాయి. ఎవరు మాట ఇచ్చారు. మాట మీద నిలబడింది ఎవరు అనేది కచ్చితంగా గుర్తు పెట్టుకోండి మీ బిడ్డ ధైర్యంగా మీ ముందుకు వచ్చి చెప్ప గలుగుతున్నాడు. మీ ఇంటికి, మీ కుటుంబానికి మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగి ఉంటే మాత్రం మీరే సైనికులుగా మీ బిడ్డకు నిలబడండి అని అడుగుతున్నాడు. ఇలా అడగగలిగే చిత్తశుద్ధి వాళ్లకు ఉందా? రాబోయే రోజుల్లో ఇంకా మోసాలు చేస్తారు. మీ బిడ్డ ఇంత ఇచ్చాడు, ఇంతకన్నా నాలుగింతలు ఎక్కువ చెబితే గానీ నమ్మరు అని చెప్పి.. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంచ్ కారు కొనిస్తామని చెబుతారు. మాటలు చెప్పడం చాలా సులభం, మాటలు చెప్పి మోసం చేసేవాళ్లను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో నమ్మకండని కోరుతున్నా. మంచి చేసిన చరిత్ర మీ బిడ్డకు ఉంది. మీ బిడ్డకు మీరు తోడుగా ఉండండి. ఆశీర్వదించండి. దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలు ఎల్లకాలం ఉండాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నా.



## సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యకరం

### జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ.



విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్ : గో-ఆధారితంగా పకృతి సేద్యంతో తయారైన సేంద్రియ ఉత్పత్తులు ఎంతో ఆరోగ్యకరమని, మానవ జీవనానికి ఇప్పుడు చాలా అవసరమని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ నందు ఆంధ్ర ప్రదేశ్ గో-ఆధారితంగా పకృతి వ్యవసాయదారుల మరియు రైతు సాధికార సంస్థ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహిస్తున్న నాల్గవ విశాఖ ఆర్గానిక్ మేళ 2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ముందుగా ఈ ఆర్గానిక్ మేళా నందు నిర్వాహకులు నిర్వహించిన గో మాత పూజలో పాల్గొని, సేంద్రియ ఉత్పత్తులు అయిన పలు దుంప, పళ్ళు, కూరగాయలు, చిరు ధాన్యాలు పండించే విధానాన్ని తిలకించారు. అనంతరం ఈ మేళలో ఈ నెల 14వ తారీకు నుండి 17వ తారీకు వరకు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తూ ఏర్పాటు చేసిన 160 ఆర్గానిక్ ఉత్పత్తులతో కూడిన స్టాళ్ళను సందర్శించారు. ఈ మేళ సందర్శనలో రైతులు, కుటీర పరిశ్రమదారులు తయారు చేసిన తేనె, నెయ్యి, నూనె, బెల్లం, చిరు ధాన్యాలు, ఆకు, దుంప, కాయగూరలు, చేనేత వస్త్రాలు, ఆహార పదార్థాలు, మొక్కలు మొదలగు ఆర్గానిక్ వస్తువులను కమిషనర్ కు వారు వివరించారు. అనంతరం కమిషనర్ వారితో మాట్లాడుతూ ఇంత పెద్ద ఆర్గానిక్ మేళాను విశాఖ నగరంలో ఏర్పాటు చేసి, విశాఖ నగర ప్రజలకు ఆర్గానిక్ ఉత్పత్తులను ఒకే చోట లభించే విధంగా కార్యక్రమం నిర్వహించడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ మేళాలో తనను సందర్శించే అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రద్ధకు ప్రాధాన్యతనిస్తూ ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగానికి మొగ్గు చూపుతున్నారన్నారు. తద్వారా రైతులకు, కుటీర పరిశ్రమలకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. భావి తరాలకు ఆర్గానిక్ ఉత్పత్తులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతులు, చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు వివిధ ప్రదేశాల నుండి తరలి వచ్చే కొనుగోలు దారులకు ఆర్గానిక్ ఉత్పత్తులను ఈ మేళాలో అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఆర్గానిక్ మేళాలు విశాఖ నగరంలో తరచుగా నిర్వహించినట్లయితే కొనుగోలు దారులకు సేంద్రియ ఉత్పత్తులపై ప్రత్యేక శ్రద్ధ ఏర్పడటం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందగలరని కమీషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పెరి రామకృష్ణ రావు, విద్యా భారత జాతీయ అధ్యక్షులు దూసి రామకృష్ణ మూర్తి, గో-ఆధారిత ప్రకృతి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ రాజు, ఆర్.వై.ఎస్.ఎస్. మార్కెటింగ్ సీనియర్ థీమేటిక్ లీడ్ ప్రభాకర్, ఆర్.వై.ఎస్.ఎస్. ప్రతినిధి కృష్ణారావు, గో-ఆధారిత ప్రకృతి రైతు సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్య వర్మ, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్, సత్వా నేచురల్స్ మధుసూదన రెడ్డి, అవని ఆర్గానిక్స్ ప్రతినిధి ఉషా గజపతి రాజు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్.జి.ఒ. వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, మేళా ప్రతినిధులు సాయిబాబు, సిటీ టెర్రస్ గార్డెన్ మహిళా ప్రతినిధులు, గో-ఆధారిత ప్రకృతి రైతుసంఘం రాష్ట్ర నాయకులు పి.ఎల్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణంలో జిల్లాకు ప్రథమ స్థానం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని ఈనెల 15 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులకు అవకాశం ఉందని లబ్ధిదారులను గుర్తించి ఆ దిశగా ముందుకు రూపాయల యూనిట్ ఖరీదుతో గృహ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియ కూడా సజావుగా సాగేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గృహ నిర్మాణంలో ప్రథమ స్థానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇక మీదట కూడా అదే తీరుతో ముందుకు పోయి సంబంధిత అధికారులు పథకం లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు డిఆర్ఓ వెంకట్రావు కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ కేశవ నాయుడు పంచాయతీరాజ్ ఈ కృష్ణయ్య జి గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి పిడి టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రవేశపెట్టే ప్రతి స్కీంలో స్కాం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

తీయించిందని.. వైసీపీ అధికారంలోకి వచ్చాక పూడికలు తీయడం లేదని ఆరోపించారు. రైతులకు గతంలో ఎరువులు, పురుగుమందులు, యంత్ర పరికరాలు సబ్సిడీపై ఇచ్చేవారని.. జగన్ పాలనలో ఇవేమీ ఇవ్వడం లేదన్నారుజగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటోందని లోకేష్ విమర్శించారు. సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7వేల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. జగనన్న కాలనీల్లో స్థలాలు వైసీపీ నేతలు సొంత పార్టీ వాళ్లకే ఇచ్చారన్నా,రు. నివాసయోగ్యం కాని స్థలాల్లో పేదలు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఫస్ట్ స్టెప్ సొల్యూషన్ సర్వే నిజం చేయాలి

రావికమతం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: చోడవరంలో మళ్లీ వైఎస్ఆర్సిపి గెలుపు ఖాయమన్న ఫస్ట్ స్టెప్ సొల్యూషన్ ప్రీ పోల్ సర్వే నిజం కావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మండల సచివాలయ కన్వీనర్ కంచి పాటి జగన్నాథరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశం మాట్లాడుతూ ప్రీ పోల్ సర్వే నిజం చేయడానికి ఇప్పుడు నుంచే ప్రతి కార్యకర్త సైనికుడు వలే పనిచేయాలని కోరారు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిన విషయం ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని సూచించారు అలాగే సచివా లయ వ్యవస్థ ద్వారా పరిపాలన గ్రామ స్థాయిలోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేయాలన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒకరికి ఎటువంటి సిఫార్సు లేకుండా సంక్షేమ పథకాలు మంజూరు అవుతున్న విషయం కూడా వివరించాలని చెప్పారు అమ్మ ఒడి,చేయూత, ఆసరా తదితర పథకాలు నిరాటకంగా అమలు చేస్తున్న విషయం కూడా తెలియజేయలని కోరారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే అజెండాగా జనసేన



మధురవాడ మజర్ న్యూస్ డిసంబరు 14:సమన్వయమే మనందరి బలం. పరస్పర సహకారంతో ప్రజా సమస్యలపై పోరాటమే అజెండాగా ఈరోజు భీమిలినియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పంచకర్ల సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశాఖ తెదేపా పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీభరత్ పాల్గొన్నారు. గురువారం ఎండాడ జనసేన పార్టీ కార్యాలయం లో భరత్ మాట్లాడుతూ టీడీపీ-జనసేన బలోపేతమే లక్ష్యంగా రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడుల పని చేయాలని అయన కోరారు. వ్యక్తి పై నమ్మకం ఉంటే ఏదేనా సాధ్యం ని భరత్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ చేసే ప్రసంగాలు చూశాను. అవి నాకు నచ్చయాన్నారు. ఒక లీడర్ అనే వారికి వారి ప్రవర్తన బట్టి స్థాయి పెరుగుతుందన్నారు. అందులో పవన్ కళ్యాణ్ మొదటి స్థానంలో ఉంటారన్నారు. ఈ ఎన్నికల్లో ఇరు పార్టీ కలయిక వలన మంచి ఫలితాలు వస్తాయిని బాగా నమ్ముతున్నాని తెలిపారు. అనంతరం భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల మాట్లాడుతూ ఈ నెల 20 తేదీన జరగనున్న యువ గళం సభను విజయవంతం చేసేందుకు ఇరు పార్టీ నాయుకులు కృషిచేయాలని కోరారు. అందుకోసం గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం వరకు ఈ సభ గురించి ప్రజల్లోకి వెళ్లేలా కృషి చేయాలని తెలిపారు. నేటి నుంచి నియోజకవర్గం పరిధిలో అందరు ప్రజలోకి విస్తీరం గా ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బీవి కృష్ణ య్య, శాఖర శ్రీను బాబు, నక్క శ్రీధర్, నాగోతి నరసింహ నాయుడు, ఒమ్మి దేవి యాదవ్, పోతిన అనురాధ, పి. భువనేశ్వరి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు భీమిలినియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పంచకర్ల సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశాఖ తెదేపా పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గురువారం ఎండాడ జనసేన పార్టీ కార్యాలయం లో భరత్ మాట్లాడుతూ టీడీపీ- జనసేన బలోపేతమే లక్ష్యంగా రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడుల పని చేయాలని అయన కోరారు.వ్యక్తి పై నమ్మకం ఉంటే ఏదేనా సాధ్యం ని భరత్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నా చేసే ప్రసంగాలు చూశాను. అవి నాకు నచ్చయాన్నారు. ఒక లీడర్ అనే వారుకి వాలు ప్రవర్తన బట్టి స్థాయి పెరుగుతుందన్నారు. అందులో పవన్ కళ్యాణ్ మొదటి స్థానంలో పవన్ ఉంటారన్నారు.ఈ ఎన్నికల్లో ఇరు పార్టీ కలయిక వలన మంచి ఫలితాలు వస్తాయిని బాగా నమ్ముతున్నాని తెలిపారు. అనంతరం భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల మాట్లాడు తు ఈ నెల 20 తేదీన జరిగే యువ గళం సభను విజయవంతం చేసేందుకు ఇరు పార్టీ నాయుకులు కృషిచేయాలని కోరారు. అందుకోసం గ్రామా స్థాయి నుంచి నియోజకవర్గం వరకు ఈ సభ గురించి ప్రజల్లోకి వెళ్లేలా కృషి చేయాలని తెలిపారు. నేటి నుంచి నియోజకవర్గం పరిధిలో అందరు ప్రజలోకి విస్తీరం గా ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బీవి కృష్ణ య్య, శాఖర శ్రీను బాబు, నక్క శ్రీధర్, నాగోతి నరసింహ నాయుడు, ఒమ్మి దేవి యాదవ్, పోతిన అనురాధ, పి. భువనేశ్వరి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే సృజనాత్మకత

విశాఖపట్నం డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:పుస్తక పఠనంతో పిల్లల్లో జ్ఞానం, సృజనాత్మకత పెంపొందుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. టర్నర్స్ చౌల్ట్రి లో జరుగుతున్న విశాలాంధ్ర బుక్ హౌస్ పుస్తక మహోత్సవం లో భాగంగా గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు వీ డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భం గా జరిగిన సభలో ఇ.వో. ప్రసన్న లక్ష్మి పాల్గొని ప్రసంగించారు. క్విజ్ పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె.రమేష్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఎ.రాజు పాల్గొని ప్రసంగించారు. క్విజ్ మాస్టర్స్ గా ప్రసన్న కుమార్, నవ్య సిరికి, కె.పృథ్వీ రాజ్ వ్యవహరించారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్, వీ డెంటల్ హాస్పిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డ్, డెంటల్ కిట్ లను అందజేశారు.వివిధ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. జూనియర్ విభాగం లో మధురానగర్ జి.వి.ఎం.సి. హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, ద్వారకానగర రవీంద్ర భారతి



స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం రవీంద్ర భారతి స్కూల్ కైవసం చేసుకోగా, మధురానగర్ జి.వి.ఎం.సి. హై స్కూల్ ద్వితీయ స్థానం లో నిలిచింది.

# అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను తక్కువ వ్యవధిలోనే అదుపులోకి తెచ్చారు. ఆస్పత్రిలోని సుమారు 40 మంది రోగులను అంబులెన్స్‌లలో సమీపంలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రి పై అంతస్తుల్లోని అత్యవసర విభాగాల్లో ఉన్న రోగులను నిచ్చెనల సహాయంతో కిందికి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంతో రోగులు, వారి బంధువులు భయభ్రాంతులకు గురయ్యారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆస్పత్రి మొదటి అంతస్తులో ఈ ప్రమాదం జరిగినట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ (సీపీ) డాక్టర్ ఎ. రవిశంకర్ తెలిపారు. రోగులను వేరే ఆస్పత్రికి తరలించామన్న ఆయన.. పొగలు దట్టంగా వ్యాపించడంతో గందరగోళం ఏర్పడిందని చెప్పారు. అయితే ఈ సంఘటనలో ఎవరికీ పెద్దగా గాయాలు అయినట్లు సమాచారం లేదన్నారు. మొత్తం 12 ఫైర్ ఇంజిన్లు మంటలను అదుపు చేసినట్లు ఆయన వివరించారు.

సంఘటనపై ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ..

ఇండస్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై జిల్లా యంత్రాంగం సీరియస్ అయ్యింది. భారీ ఎత్తున జన సందోహం ఉన్న ప్రాంతంలో ఆస్పత్రిలో ఇలాంటి సంఘటన జరుగడంపై కన్నెర్ర జేసింది. ఆస్పత్రి నిర్వాహకులు చెబుతున్న దానికీ, వాస్తవంగా జరిగిన సంఘటనకు పొత్తు లేకపోవడంతో అసలేం జరిగిందనే విషయమై విచారణకు జిల్లా కలెక్టర్ మల్లికార్జున కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్డీవో, డీఎంహెచ్‌వో, డీఎఫ్ఓ, డీసీహెచ్ఎస్, ఈస్ట్ ఏసీపీలతో కూడిన ఐదుగురు సభ్యుల కమిటీని నియమించారు. 24 గంటల్లో నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నాటికే విచారణ కమిటీ సభ్యులు నివేదికను అందజేస్తారని ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా అధికారులు చెబుతున్నారు. నిజంగా విద్యుత్ షార్ట్ సర్క్యూటేనా, మరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులతో పాటు నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ కూడా సంఘటనా స్థలానికి క్షణాల్లోనే చేరుకుని అన్ని వర్గాల నుంచి వివరాలు సేకరించారు. అయితే ఫైర్ అధికారుల నుంచి వచ్చే నిర్ణయమే ఫైనల్ కావడంతో ఆ కోణంలోనూ దర్యాప్తును తీవ్రతరం చేశారు.

## మధుపాడలో జనసేన జోరు, లోకం మాధవికీ పూర్తి మద్దతు తెలిపిన ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు విన్న లోకం మాధవి గారు తప్పకుండా జనసేన ప్రభుత్వం రాగానే రోడ్డు వేయిస్తామని అదేవిధంగా ప్రతి ఇంటికి మంచినీళ్లు కొళాయి వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కరుమజ్జి గోవింద్, రామచంద్ర, బద్రి, అశోక్, హైమ, రేవల రమణ, దుర్గసి శేఖర్, లోకేష్, వేణు, జగదీష్, అశోక్ పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో ప్రతి క్రీడాకారుడు పాల్గొవాలి

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారుడు ఇందులో పాల్గొనేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అందువలన వారు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి క్రీడాకారులు ఇటువంటి క్రీడల్లో పాల్గొనడం వలన వారిలో మరింత ఉత్సాహం, ఉత్తేజం లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో ఈ క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి జూన్ గాలియోట్

మాట్లాడుతూ 15 ఏళ్ళు నిండిన గ్రామీణ/వార్డు స్థాయిలోని యువతీ, యువకులను, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు,మండల,నియోజకవర్గ,జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. అందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ డబుల్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాలామంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా చేసుకునే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు నియోజక వర్గ స్థాయిలో రూ.5వేలు నుండి రూ.35వేలు వరకు, జిల్లా స్థాయిలో రూ.10వేల నుండి రూ.60వేల వరకు, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు ఉంటుందని ఆమె చెప్పారు. కావున ప్రతి క్రీడాకారుడు పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ క్రీడలకు చెందిన కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థ లేని - వివక్ష చూపని పాలన కావాలి అంటే జగనన్న



తగరపువలస డిసెంబర్ 14 మేజర్ న్యూస్...భీమిలి నియోజకవర్గం - 2వ వార్డు (ఆదర్శనగర్) - 14-12-2023 - లక్ష్మి వారంలి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందికార్యక్రమం లో బాగంగా అవంతి చేతులు మీదుగా వైసిపి పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమం కి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావు కి ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది.అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్ళలో 4వ వార్డు లో సంక్షేమం అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ప్లేక్సీ రూపంలో అవిష్కరించిన దానిని అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలన లా దళారీ వ్యవస్థ తో పాటు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రతీ అవసరానికి ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ విధానం లేకుండా నేరుగా మీకే పథకాలు అందాలంటే మళ్ళీ ఆంధ్రా లో ముఖ్యమంత్రి గా జగనన్నే రావాలని ఆయన వస్తే గాంధీ జీ కలలు కన్న స్వరాజ్యం గ్రామ సచివాలయాలు ద్వారా మునపటి కంటే మరింత సేవలు అందించడం జరుగుతుంది.కడుపులో ఉన్న బిడ్డ నుంచి కాటికి కాలు చాచుకొనే పండు అవ్వా తాతల వరుకూ సుభిక్షమైన పాలన అందిస్తున్న జగనన్న మళ్ళీ రావాలి అంటే భీమిలి లో అవంతి అను నన్ను గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు.అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని గడప గడపకు నాయకులు కార్యకర్తలు అభిమానులు చేరేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమె పోగొట్టుకున్న బ్యాగ్‌లో ఏముంది...!

విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్ : ఓ మహిళ పోగొట్టుకున్న విలువైన బ్యాగును గంటల వ్యవధిలో చేధించి తిరిగి ఆమెకు అందించడంలో నగర పోలీసులు అభినందనలు అందుకున్నారు. పోలీసులు, బాధితులు అందించిన వివరాల మేరకు బుధవారం సాయింత్రం సుమారు 04.30 గంటల సమయంలో కే.భారతి అనే మహిళ భీమిలి నగరంపాలెం నుంచి ఎం.వీ.పీ సర్కిల్ వరకు ఒక పాసింజర్ ఆటో ఎక్కింది. ఎంవీపీ సర్కిల్ వద్ద ఆటో దిగే సమయంలో తనతో పాటు తెచ్చిన బ్యాగును ఆటోలో మర్చిపోయి దిగేసింది. కొంత సమయం తరువాత ఆమె బ్యాగును మర్చిపోయినట్లు గుర్తించి చుట్టుప్రక్కల ఆటో కోసం వెతుకగా కనపడకపోవడంతో ఎం.వి.పి క్రైమ్ పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగులో 5 తులాల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి వస్తువులు, 18,000 నగదు ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఎంవీపీ పోలీసు కానిస్టేబుల్ పి.హరి అప్పుఘర్ ఆటో స్టాండ్ లో ఉండే దూడ సత్యనారాయణ అనే ఒక ఆటో డ్రైవర్ సహాయంతో సదరు ఆటోను కనిపెట్టారు. సదరు ఆటో డ్రైవర్ ఆర్.కొండలరావు ఏరాజు కూడా స్వచ్ఛందంగా బ్యాగ్ ను అప్పగించడానికి వస్తున్నట్లు తెలిపాడు. గురువారం అదనపు డి.జి.పి, కమిషనర్ ఆఫ్ పోలీస్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ ఏ.రవి శంకర్ తమ చేతుల మీదుగా బాధితురాలికు ఆమె బ్యాగును అందజేశారు. బ్యాగ్ కనిపెట్టడంలో ప్రతిభ కనబర్చిన ఎం.వి.పి కానిస్టేబుల్ పి.హరి మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చి, అభినందించారు. అదేవిదంగా బ్యాగును కనిపెట్టడంలో సహాయం చేసిన సత్యనారాయణను, స్వచ్ఛందంగా బ్యాగును అప్పగించిన ఆటో రాజును ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డ్ లు అందజేశారు.

సూర్య 17వ
అనకాపల్లి-అల్లూరి

# తుమ్మపాల సచివాలయం -2లో వై ఏపీ నీడ్స్ జగన్



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతి గ్రామ సచివాలయం -2 దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, కాంద్రేగుల విష్ణుమూర్తి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద హాజరైయ్యారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజెప్పారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు సచివాలయం 2 దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ ఎంపీపీ విల్లూరి చంద్ర శేఖర్, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పి డి గాంధీ, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు, వడ్డాది అశోక్ భారతి, పన్నీరు కొండలరావు, పడాల గణపతి, వైస్ ప్రెసిడెంట్ చిన్న, ఆర్టీసీ సత్యనారాయణ, పూడేరు సర్పంచ్ సిగిరిశెట్టి కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ సభ్యులు మారిపల్లి శోభా, ఎన్ఎస్ లక్ష్మి, పిఏసిఆర్డి కే ధర్మారావు, ఎంఎల్ఓ మణింద్ర, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు, వార్డు మెంబర్లు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి




అచ్యుతాపురం. డిసెంబర్ 14, మేజర్ న్యూస్: అంగన్వాడీలు ప్రభుత్వం ముందు ఉంచిన న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోవడంతో నేటి నుండి నిరవధిక సమ్మె, ప్రాజెక్ట్ ఆఫీసుల వద్ద సమ్మె ప్రారంభమైంది. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, హెల్పర్లు ప్రమోషన్లు నిబంధన రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలి. సర్వీస్ లో ఉండే చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలి. వైయస్సార్ సంపూర్ణ పోషణ మినీ చార్జీలు పెంచాలి, గ్యాస్ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి, 2017 నుండి టీఏ బిల్లులు ఇతర బకాయిలు బిల్లులు వెంటనే ఇవ్వాలి, గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణ కన్నా మీకు అదనంగా జీతాలు పెంచుతామని వాగ్దానం చేశారు, నేటికీ నాలుగున్నర సంవత్సరాల పూర్తయిన మా సమస్యలు పట్ల ఈ ప్రభుత్వం శత శుద్ధితో వ్యవహరించడం లేదని అంగన్వాడి ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాన్ని న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేకుంటే మా పోరాటం మరింత ఉధ్రితం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# క్రీడ సామాగ్రి సద్వినియోగపరచుకోవాలి



రావికమతం డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల లో క్రీడలు ప్రోత్సాహానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అమలు చేస్తున్నామని ఎంపిపి పైలరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంజూరైన క్రీడా సామాగ్రిని సచివాలయాలకు ఎంపీపీ పైలరాజు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు దీనిలో భాగంగా ఇప్పటికే సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు వివిధ క్రీడలు కు సంబంధించి శిక్షణ ఇవ్వడం పూర్తి అయిందన్నారు తాజాగా ప్రతి గ్రామ సచివాలయనకి క్రికెట్, టెన్నికాయిట్ వాలీబాల్ షటిల్ బ్యాడ్మింటన్ లకు సంబంధించి మూడు కిట్లు చొప్పున ప్రతి సచివాలయనికి ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు సచివాలయ సిబ్బంది రక్షణలో ఉండే ఈ కిట్లను ఆయా గ్రామాల యువత ఉపయోగించుకుని క్రీడలలో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కంచిపాటి జగన్నాథరావు జి సత్య దేవా మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు ఎంపీపీ వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు .

# టిడ్కో గృహాలను పరిశీలించిన మంత్రి అమర్‌నాథ్

## సీఎం పుట్టినరోజున గృహప్రవేశాలకు సన్నాహాలు.

## నెరవేరనున్న పేదవాడి సొంత ఇంటి కల



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: నియోజక వర్గంలోని పేదవాడి సొంత ఇంటి కల నిజం కాబోతోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలకు సమయం ఆసన్నమైంది. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 2,744 టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరిశీలించారు. స్థానిక సత్యనారాయణపురంలో నిర్మితమైన టిడ్కో ఇళ్ళు నాణ్యతతో పాటు, సుందరంగా ఉన్నాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు అన్నారు. ఇక్కడి నివాసం ఉండే వారి రాకపోకలకు అనువైన రోడ్లతో పాటు, మురుగు నీటిని శుభ్రపరిచే ప్లాంటు, కాలనీ అంతట వీధిలైట్ల ఏర్పాటు చేసి కాలనీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు అని అన్నారు.ఈ కాలనీలో మూడు విభాగాలలో ఇళ్ళు నిర్మించారు. 300 ఎస్.ఎఫ్.టి. కలిగిన 2,296 గృహాలను లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల 55 వేల రూపాయలు ఖర్చవుతుంది అని ఈ మొత్తాన్ని ప్రభుత్వ సబ్సిడీ కింద అందిస్తోంది అన్నారు. అలాగే 7 లక్షల 50 వేల రూపాయల విలువైన 365 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇళ్లను 96 మంది లబ్ధిదారులకు కేటాయించారని, ఇందులో 25 వేల రూపాయలు లబ్ధిదారుల వాటా కాగా, మూడు లక్షల 15 వేల రూపాయలు లబ్ధిదారులు రుణముగా చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన నాలుగు లక్షల 15 వేల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందజేస్తోంది అన్నారు. కాగా 8 లక్షల 50 వేల రూపాయల విలువైన 430 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇళ్లను 352 మంది లబ్ధిదారులకు కేటాయించారు. ఇందులో లబ్ధిదారుడు తన వాటాగా 50 వేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, మూడు లక్షల 65 వేల రూపాయలను లబ్ధిదారుడు రుణ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మిగిలిన 4,40,000 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందజేస్తుందని వివరించారు.అన్ని హంగులతో కాలనీ నిర్మించిన అధికారులను, సిబ్బందిని మంత్రి అమర్నాథ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జే సీ ఎస్ అనకాపల్లి జిల్లా కో - ఆర్డినేటర్ పలకా రవి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకి రామ రాజు, వైసీపీ మండల కార్యదర్శి బీశెట్టి జగన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



వి మాడుగుల డిసెంబర్ 14 మేజర్ న్యూస్:తమ డిమాండ్లు సాధన కోసం మాడుగుల మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కు గురువారం మండల కాంగ్రెస్ నాయకులు పడాల కొండలరావు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పడాలకొండ రావు మాట్లాడుతూ అంగన్వాడీలు తమ కనీస వేతనం 26 వేల రూపాయలు వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతున్నామన్నారు. చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారికి అన్ని విధాల సేవలందిస్తున్న అంగన్వాడీలకు తాము అండగా ఉంటామన్నారు.

# ఎం.ఆర్.పి.ఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గంపల చిన రాజుకు ఘన సత్కారం



పాయకరావుపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: ఇటీ హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి అత్యధికంగా ఎం.ఆర్.పి.ఎస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బస్సులు,రైళ్లు ద్వారా తరలించినటువంటి ఎం.ఆర్.పి.ఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చిన రాజును గురువారం ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు ఘనంగా సన్మానించి సత్కరించారు.అనకాపల్లిలోని ఒక ప్రైవేట్ హొటల్ లో ఎం.ఆర్.పి.ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో గంపల చిన రాజును శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందం చారు. ఈ సందర్భంగా గంపల చినరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి, గ్రామ స్థాయిలో నూతన కమిటీలు నియమించి ఎం.ఆర్.పి.ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరు మంగరాజు,కొల్లి చిన్న అప్పా రావు, జిల్లా ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు ఎలక మల్లి బాబు,ఎలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జి కాకినాడ కనకేశ్వరావు,చెవ్వేటి అప్పారావు,చెవ్వేటి నాగరాజు,చెవ్వేటి సోమరాజు,ఏడిద సురేష్ , రాజు,చెవ్వేటి కమల,చంటిరాజు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు



నక్కపల్లి, డిసెంబర్ 14 మేజర్ న్యూస్:మండలంలో గురువారం నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ మైదానంలో రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల, బాలికల హాకీలను రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ వేతల జయరత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ జిల్లా సెక్రటరీ రాంబాబు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబులు మాట్లాడుతూ ఈ హాకీ టోర్నమెంటుకు 13 జిల్లాలో 600 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీసం రామకృష్ణ మాట్లాడుతూ నక్కపల్లి అంటే హాకీ, హాకీ అంటే నక్కపల్లి అన్న విధంగా ఈ ప్రాంతంలో క్రీడాకారులు మంచిగా రాణిస్తూ భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు సాధించాలని, దీని కోసం ప్రభుత్వం క్రీడాకారులు ఎన్నో ప్రోత్సాహకాలు అందించడానికి ఆడుదాం ఆంధ్ర పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ పోటీలలో బాలికల విభాగంలో ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, గెలిపొందాగా, కర్నూల్, కృష్ణ తలపడగా డ్రాగ ముగిసాయి. గర్ల్స్ విభాగంలో అనంతపురం, చిత్తూరు తలపడగా చిత్తూరు 4-0 గెలుపొందింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఐఇవో సుజాత, స్టేట్ హాకీ టోర్నమెంట్ అడ్వజర్ సుధీర్, ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ శైలజా, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు..

# ఇంటింటికి త్రాగునీరు కోసం బోర్ వెల్ పనులు ప్రారంభం



దేవరాపల్లి, డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ ) : మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో ఇంటింటికి త్రాగునీరు కొళాయిల కొరకు రెండవ బోర్ వెల్ పనులను ఆర్డబ్ల్యూఎస్ డీఈ పర్యవేక్షణలో గురువారం స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి త్రాగునీరు కొళాయిలు పథకం ద్వారా నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఏ.కొత్తపల్లి గ్రామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక అభిమానంతో సుమారు రూ 1.3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ సన్యాసిరావు, బోర్ మెకానిక్ జగన్నాథం, అధిక సంఖ్యలో మహిళలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముసలమ్మపాలెంలో గ్రామ దేవత ముసలమ్మ తల్లి ఆలయ ఘనంగా ప్రారంభోత్సవం



అచుతాపురం..డిసంబర్ 14 మేజర్ న్యూస్..గురువారం అచ్చుతాపురం మండలం దుప్పుతురు శివారు ముసలమ్మపాలెం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముసిలితల్లి అమ్మ వారి ఆలయాన్ని పునర్నిర్మించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు మండల ఎమ్ పి పి కోన సంధ్య, బుజ్జి, జెడ్ పి టి సి లు ఎల్ . రాంబాబు, ఎన్.కుమార్,మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్ రావు,పిఏసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎమ్ పి పి వడిశల శ్రీనువా సరావు, సచివాలయం కన్వేనేరు రాజాన విజయ, ఎమ్ టి సి లు లాలం శ్రీను,లాలం శ్రీను,దర్మిరెడ్డి నాయుడు బాబు,మోటూరి సంజీవ్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రధాన రహదారి పక్కన మురగడ నిలిచి గొయ్యి ఏర్పడటంతో తీవ్ర ఇబ్బందులు



పాయకరావుపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్.పాయకరావుపేట మండలం మంగవరం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన మురగడ నిలిచి పెద్ద గొయ్యి ఏర్పడి దుర్వాసన వెదజల్లడంతో రహదారి పక్కన ఇంటిలో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. తారు రోడ్డు కింద ఉన్న తూర పూర్తిగా పూడుకు పోవడంతో కాలువలోని నీరు ముందుకు వెళ్లకుండా తమ ఇంటి ముందు నిలిచిపోతుందని తిపరాల సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు.మురగడ నుంచి వస్తున్న దుర్వాసనతో, దోమలతో రోగాల బారిన పడి తమ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు.తూర ను శుభ్రపరచి కాలువలోని నీరు ముందుకు పోయే ఏర్పాట్లు చేయాలని కోరారు.గ్రామంలో ప్రధాన రహదారి అవ్వడం వల్ల రాకపోకలు ఎక్కువగా ఉండే నేపథ్యంలో చీకట్లో ప్రమాదవశాత్తు ఎవరైనా గోతిలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు,నాయకులు స్పందించి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించ వలసిందిగా తిపరాల సింహాచలం కోరారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె వి మురళి కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్సై 942 జి.భీమా వెంకటరమణ కుమారుడు వెంకటేష్ కు ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25,000/- చెక్ ను, ఉమెన్ పీసీ 2621, డి.దుర్గ భవాని నక్కపల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తూ మృతి చెందారు. ఆమె తల్లి చందక రాధ కి ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25,000/- చెక్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరపున అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, ఏ.ఓ శారద, జూనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల వంటవార్పు

## సంఘీభావం తెలిపిన యూటీఎఫ్



దుంబ్రిగుడ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విధులను బహిష్కరించి స్థానిక మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకుని టెంటును ఏర్పాటు చేసి అంగన్వాడీ కార్యకర్తలు, ఆందోళన చేపట్టారు రోడ్డుపై వంటవార్పు చేసి తమ నిరసనను తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని పెద్దఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెలో యూటీఎఫ్ శ్రేణులు పాల్గొని సంఘీభావాన్ని తెలియపరిచారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతూ న్యాయమైన సమస్యలపై పోరాడుతున్న అంగ్వాడీ కార్యకర్తల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు అంగన్వాడీ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు కొండమ్మ, కార్యదర్శి సత్యావతి, యూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

## తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ఆనందపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆనందపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ఆర్ ఎస్ ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడుతూఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వలన బడ్జెట్ ను కుదిస్తాతు న్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచేసారన్నారు అంగన్ వాడిలమీన యాప్‌ల భారం మోపి విపరీత మైన పనిభారం మోపారన్నారు. ఇన్ని ఇబందులున్నా తట్టుకొని అంగన్ వాడి కెం ద్రాలను విజయ వంతంగా నడుపు తున్నప్పటికీ బిల్లులు బకాయిలు పేరుకు పోయాయన్నారు. ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి - అంగన్ వాడి కాంద్రాలను బలోపేతం చేయాలి. కనీస వేతనం26,000/రూపాయలు ఇవ్వాలనిఅంగన్ వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్ ఈఎస్ఐ,ఈ-టైర్మెంట్ బె నిపిటి 5,00,000/-ఇవ్వాలని, విధి నిర్వహణలో చనిపోయిన అంగన్ వాడీ కుటుయంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెబాకాయిలు చెల్లించాలని, వేతనంతో కూడిక మెడికల్ లీవ్ కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మూర్తి ఆర్ ఎస్ ఎన్ మూర్తి,ఐద్వా డివిజన్ కార్యదర్శి కే నాగరాణి అంగన్వాడి జిల్లా కోశాధికారి పద్మావతి, ఆనందపురం, పద్మనాభం భీమిలి ,మధురవాడ మండలాల అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# నూకాలమ్మ ఆలయ మండపానికి శంకుస్థాపన

దేవరాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన దేవరా పల్లిలోని ఎస్టీ మోడల్ కాలనీలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఆధ్వ ర్యంలో నూతనంగా నిర్మించనున్న నూకాలమ్మ ఆలయ మండపానికి గురువారం శంకుస్థాపన చేశారు. సుమారు 5 లక్షలతో మండపం నిర్మాణ పనులు చేపట్టడానికి చర్యలు చేపడుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు తెలిపారు. స్థానిక నాయకులు గొర్లె సన్యాసినాయుడు ( ఫాస్ట్ ఫుడ్ నాయుడు) మరో 25 వేల రూపాయలు విరాళంగా ఇస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గాలి వెంకునాయుడు, వైసిపి నాయకులు గండి పడాల అప్పలరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు, ఇట్లా వెంకటపతి, వార్డు మెంబర్లు కొల్లి ఈశ్వరరావు, ఎడ్ల బంగారయ్య, దాసరి లక్ష్మి, వాలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు స్వయం శక్తితో ఎదగాలి



**ఆనందపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** యువత యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తి పై దృష్టి పెట్టాలని ప్రముఖ రాజకీయవేత అక్రమాని రామానాయుడు పద్మావతి పేర్కొన్నారు గురువారం ఆనందపురం కూడలి, వేములవలస లో నూతనంగా ఏర్పాటు చేసిన క్వీన్ ఛాయిస్ బ్యూటీ పార్లర్ బ్యూటీ గర్ల్స్ షా ప్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందన్నారు యువత ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఏదగాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి అభిరుచుల మేరకు వివిధ రంగాలలో రాణించాలన్నారు షాప్ నిర్వకురాలు తమ్మిన ప్రియాంక, నర్సింగరావు ని దినదిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు కార్యక్రమంలో జీర్ సుజాత ఇల్లిపిల్లి సత్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి విశాఖలో ఘనస్వాగతం

విశాఖపట్నం, డిసెంబర్14 మేజర్న్యూస్:- శ్రీకాకుళం జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం ఉదయం 9:18 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఎయిర్ పోర్ట్ వద్ద ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నగర పోలీస్ కమిషనర్ ఎ. రవి శంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. కె. సమత, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీటీడీ మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీసీపీ ఆనంద్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారుముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని విచ్చేశారుఅనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉదయం 9:28 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.
















## విశాఖ జనసేనలో చేరిన కార్పొరేటర్

విశాఖపట్నం, డిసెంబర్14 మేజర్న్యూస్: జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ గురువారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి చేరారు. పవన్ కళ్యాణ్ కండువా వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తానని సాదిక్ అన్నారు. ఇండిపెండెంట్ గా గెలిచిన సాదిక్ తర్వాత వైసీపీలో చేరారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి ఇప్పుడు జనసేనలో కలిశారు.

## మీసేవ సమస్యల నీ నారా లోకేష్ కి వివరిస్తున్న ఉమ్మడి జిల్లా మీసేవ నిర్వాహకులు

**గాజువాక, డిసెంబర్ 14, మేజర్న్యూస్:** విశాఖ జిల్లా మీసేవ నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ గంగాభవాని గారు సెక్రటరీ తులసి రామ్ గారు,నర్సీపట్నం మీసేవ ప్రతినిధి విజయ చౌదరి గారు సమస్యల్ని లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లారు ఆయన సానుకూలంగా స్పందించి ఈ నెల 19వ తారీఖున భీమిలి లో ప్రత్యేకంగా మీ సేవకులకు ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని మీ సేవకి ఐటి శాఖ గా పనిచేసిన వాన్ని మీసేవ గురించి నాకు తెలియదా అని ఆయన పాదయాత్రలో తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి నర్సీపట్నం అయ్యన్న పాత్రుడు గారి తనయుడు చింతకాయల విజయ్ గారు, అలాగే నర్సీపట్నం నుండి మీసేవ ప్రతినిధి విజయ్ చౌదరి గారు ఆయనతో మాట్లాడి పాదయాత్రలో ఆయనతో మాట్లాడే అవకాశాన్ని కల్పించారు, ఈ కార్యక్రమంలో హరి, మల్ల అనంత, మోహన, తదితరులు అధిక సంఖ్యలో మీసేవ నిర్వాహకులు పాల్గొని ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# 10 వ వార్డులో ఏపీకి జగన్ ఎందుకు కావాలి

### - ఎంపీ, ఎం వీ వీ - వార్డు ఇంచార్జ్ జగ్గుపిల్ల

ఆరిలోవ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, పదో వార్డు వైసిపి ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో సుందర్ నగర్ లేఔట్ పార్క్ వద్ద తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిథిగా "వై ఏపీ నీడ్స్ జగన్!" అనే కార్యక్రమాన్ని 23, 24, 26, 33 సచివాలయాల్లో వైయస్సార్సీపి జెండా ఎగరవేసి, పథకాల బోర్డును ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అని వివరించారు. 2019 ఎన్నికల ముందు ఏదైతే మేనిఫెస్టోను ప్రవేశపెట్టారో వాటిలో 98 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి కులం, మతం, పార్టీ, చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఆయన చూశారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటెయ్యండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు, స్టేట్ బిసి డైరెక్టర్ రామన్న పాత్రుడు, సచివాలయ కన్వీనర్లు, బిఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### జస్వంత్ రెడీమేడ్స్ శ్రామికులకు మానవత్వం చాటుకున్న
## కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలీవర్ రాయి..



తగరపువలస డిసెంబర్ 14 మేజర్ న్యూస్:తగరపువలస జశ్వంత్ రెడిమేడ్స్ ఇటీవలే అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే. ఆ షాపులో పనిచేస్తున్న 29 మంది సిబ్బంది ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలుసుకున్న ప్రజాబంధువు, సామాజికవేత్త ఆలీవర్ రాయి, వెంపాడ శ్రీనివాసరెడ్డి కి సౌలభ్యంతో వెంటనే వారికి నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు కేథరిన్ ప్రాంగణంలో ఇవ్వడం జరిగింది. సుమారు 50,000/- రూపాయల సహాయం అందించడమే కాకుండా వారిలో 5 గురికి ఉపాధి కల్పిస్తాము అని ఆలివర్ రాయి హామీ ఇచ్చారు.లబ్ధి పొందిన వారంతా వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి గారికి మరిముఖ్యంగ కేథరిన్ విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇబ్బందులు, కష్టాలలో ఉన్నవారికి తనవంతు సహాయం ఎప్పుడు ఉంటుందని శ్రీ ఆలివర్ రాయి అన్నారు

# 32 వార్డులో ఎమ్మెల్యే వాసుపల్లి పర్యటనలో స్థానికుల హర్షం

**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్న్యూస్:**ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వార్డు పర్యటనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా గురువారం 32వ వార్డులో పోలీస్ క్వార్టర్స్ దేవాంగుల వీధి, చలువతోట, కర్ణాల వీధి, నేరెళ్ల కోనేరు ప్రాంతాలలో పర్యటిస్తూ సచివాలయం సిబ్బంది సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి నేరుగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా



## హారతులిచ్చి స్వాగతం పలికిన మహిళలు

ఉన్నారని జనం జగనన్న వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో పాటు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు నిత్యం ప్రజలతోనే ఉంటున్నామని తెలిపారు. ఈ విషయంలో దక్షిణ నియోజకవర్గ ప్రజలు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.అల్లిపురం మార్కెట్ తో మంచి తత్సంబంధం ఉందని, ఇక్కడి వ్యాపారుల సమస్యలపై గతంలో నిలబడి అండగా ఉన్నామన్నారు. ఇటీవల మార్కెట్లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఈశాన్యవైపు మార్కెట్ కు భద్రత కలిపించే విధంగా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే సొంత స్టాల్స్ కూడా చాపలు కూరగాయలు దొంగలించబడకుండా రక్షణ గేట్లు కావాలని కోరారన్నారు. కొన్నిచోట్ల ప్రజలు విద్యుత్తు లైట్లు ఏర్పాటు, కర్నాల వీధి పకోడీ సందులో మందుబాబులు చేస్తున్న వీరంగం పై ప్రజల నుండి, మహిళల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడే సిఐతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. చలువతోట వీధి లో ఏడుఆకులు చెట్లు తొలగించాలని, విద్యార్థుల సమస్యలు వాసుపల్లి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే వాసుపల్లి కి హారతులు ఇచ్చి మహిళలు స్వాగతం పలికారు.



ప్రజల నుండి సేకరించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %డ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు, అధిక సంఖ్య లో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నిలుపుదల.....

భీమిలి డిసెంబర్ 14 మేజర్ న్యూస్:శ్రీ పోలాకి .శ్రీనివాసురావు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం , వారి సూచనల మేరకు తేదీ 15.12.2023 శుక్రవారం నాడు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జే.వి, అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు ప్రాంతాలలో 11 కేవీ వేములవలస మరియు వెళ్ళంకి ఫీడర్ లైన్ లను తాకు తున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ నిలుపుదల చేయబడును. దయచేసి మీ వార్తాపత్రిక ద్వారా ఈ వార్త ను ప్రజలకు తెలియజేయండి మరియు సహకరించండి .

# సుంకరమెట్టలో వైఎస్సార్ సిపి భారీ ర్యాలీ

**అరకులోయ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సుంకరమెట్ట గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురువారం భారీ ర్యాలీ నిర్వహించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు, పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగి. చిన్నారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి మళ్లీ వైసిపి రావాలి, జగన్ కావాలి, జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. సుంకరమెట్టలో వై నాట్ 175 కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి, వైసిపి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆదివాసులకు వివరించి అవగాహన కల్పించారు. నాలుగున్నరేళ్ళ కాలంలో బడుగు, బలహీన వర్గాలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును గిరిజనులకు క్షుణ్ణంగా వివరించి చైతన్యపరిచారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన యువ నేత, మాజీ సర్పంచ్ పాంగి.చిన్నారావు మాట్లాడుతూ జగనన్న పాలనలో గిరిజనులకు ఎంతో మేలు జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజలకుసంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. దీంతో తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు సైతం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి కార్యకర్త ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని



పాంగి. చిన్నారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎంపిపిల ఫోరం (ఎస్టి విభాగం) అధ్యక్షురాలు, అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి తనదైన శైలిలో జగన్ పరిపాలన, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేయాలని కోరారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొల్లూరి.ప్రసాద్, పాడి.కృష్ణమూర్తి, బోడన్న, దురియా.సత్యనారాయణ, జాగరపు. శ్రీను, వెచ్చంగి.సుభాష్ చంద్ర, స్వాబి.కొండ, వెంకటరమణ, ధర్మ నాయుడు, అశోక్ కుమార్, గుడివాడ. ప్రకాశరావు, మనసయ్య రావు, బుచ్చన్న, స్వామి, శుక్రయ్య, రాజారావు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతు చిక్కని వ్యాధులతో చిన్నారులు మృతి

**- నాలుగు నెలల యావదిలో పదుల సంఖ్యలో మృతి**

**- హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి లక్ష్మీపేట సర్పంచ్ డిమాండ్!**

**పెదబయలు, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయితీ కిలుములు బల్లపురాయి గ్రామాలలోఅంతుచిక్కని వ్యాధులతో నెల నుండి నాలుగు నెలల లోపు పసికందులు పదుల సంఖ్యలో మృతి చెందారని లక్ష్మి పేట పంచాయతీ సర్పంచ్ లక్కీ అశోక్ కుమార్ తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఅయాగ్రామాలలో నెల రోజులు పాప కడుపు పొంగి శ్వాస ఆడక మృతి చెందిందని కిల్లుడు అబ్బాయి దొర భార్య గున్నమ్మ తెలిపారు,వంతల రాంబాబు భార్య పుష్పలమ్మ ఈ కుటుంబానికి చెందిన పాప మృతి చెందింది, కోరభు సూర్యనారాయణ భార్య జోష్ణ నాలుగు నెలల బాబు చనిపోవడం జరిగిందనారు ముంచంగి శ్రీను భార్య నీలమ్మ నాలుగు నెలలు బాబు మృతి చెందారని తెలిపారు, ఇలా పంచాయతీ మొత్తం 16 మంది చిన్నారులు మరణించడంతో ఆయా గ్రామాల కుటుంబీకులు కన్నీరు మున్నేరు అవుతున్నారు కొన్ని గ్రామాల్లో చిన్నపిల్లలు చర్మవ్యాధులతో బాధపడుతున్నారనీ



తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో చిన్నారులు కడుపు ఉబ్బటం అలాగ మూత్ర విసర్జన రాకుండానే చనిపోతున్నారని సర్పంచ్ తెలిపారు,ఇలా ప్రతి గ్రామ గ్రామాలకు సర్వే నిర్వహించగా అంతు చిక్కని వ్యాధులతో రోజురోజుల కు చిన్నారి పిల్లలు మృతి చెందుతున్నారని ఆయా గ్రామస్తులు తెలుపారని ఆయన అన్నారు తక్షణమే మెడికల్ ఎమర్జెన్సీ పెట్టాలని ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని చిన్నారుల మరణాలను తగ్గించాలని ఆయనడిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన - కె.కె రాజు



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మండలంలో పలు గ్రామాలలో తపాలా సిబ్బంది సమ్మె



**మెళియాపుట్టి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** తపాలా సిబ్బంది దేశవ్యాప్తంగా సమ్మె పిలుపు దృష్ట్యా గురువారం బాణాపురం, జాడుపల్లి, శేఖరాపురం, పెద్ద లక్ష్మీపురం తదితర గ్రామాల్లోని పోస్టల్ సిబ్బంది సమ్మె జరిపారు. దీనితో తపాలా సేవలు నిలిచిపోయాయి. గ్రాడ్యుట్ ఐదు లక్షలు పెంచాలని, క్యాస్ లెస్ మెడికల్ సౌకర్యం కల్పించాలని కొత్త గా చేరిన జిడిఎస్ లందరికీ రెండవ స్కేల్ ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కారం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులందరికీ 'ఆరోగ్య సురక్ష' కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**

**అనకాపల్లి, డిసెంబరు 14, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో సంపూర్ణ అందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఎంపీడీవోలు ఎంఈఓ లు డాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినెల రక్తహీనత తదితర విషయాలపై తీసుకున్న డేటా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చోడిపిండి, కొబ్బరి, బెల్లం, ఆకుకూరలు, పలుకులు, గింజలు, తృణధాన్యాలు మొదలైన వాటిలో ఉన్న విటమిన్లు పౌష్టికాహారం గురించి తెలియజేయాలన్నారు. ఆరోగ్యానికి మూల కారణమైన శరీరంలో రక్త హీనత జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అదేవిధంగా రక్తం పెంపొందించేందుకు తీసుకోవలసిన ఆహారం గురించి పూర్తి అవగాహన కలిగించాలన్నారు. సచివాలయం లేదా గ్రామం ప్రాంతంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తూ వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందించాలన్నారు. ఈ విషయంలో ఎంపీడీవో ఎంఈఓ పీహెచ్సీ డాక్టరు ఉపాధ్యాయులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. సబ్బవరం పీహెచ్సీ డాక్టర్ రమేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేసిన విషయాలను, ఆరోగ్య అభివృద్ధికి ఆయన చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసించారు. అన్ని మండలాల్లో వెనుకబడిన గ్రామాలలో పౌష్టికాహార లోపం



కనిపించడానికి గల కారణాలను, అక్కడ ప్రజల ఆచారాలు, ఆహారపు అలవాట్లను ఆరోగ్యంతో తులనాత్మక పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ మండలాలలో ఆరోగ్య సురక్ష అమలు తీరును ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఎ హేమంత్ సిపిఓ జి రామారావు గ్రామ వార్డు ప్రత్యేక అధికారి మంజులవాణి, డీఈవో మహా లక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ కే. అనంతలక్ష్మి, మ ఏ సెలెక్ట్ కిందకి రావట్లేదు త్స్య శాఖ డిడి ప్రసాద్, జిల్లాలోని ఎంపీడీవోలు, పిహెచ్సి ల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరహా లక్ష్మీనరసింహ స్వామి వెండి కవచం అలంకరణ

**ముఖ్య అతిథిలుగా వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు హాజరై స్వామివారికి బంగారు సంపెంగలు విరాళం**

**అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం దిబ్బవీధి, కొబ్బరితోట శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి వారికి వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు, డ్కెట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు బంగారు సంపెంగలు, వెండి గద విరాళంగా అందజేశారు. ఈ మేరకు శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద గురువారం ఉదయం వరహా లక్ష్మీనరసింహస్వామివారికి వెండి కవచ అలంకరణ, శ్రీ లక్ష్మీ ఆండాల్ అమ్మవారికి వెండి చీర అలంకరణ మహోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం ఆరుగంటలకు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులచే లక్ష్మీగణపతి పూజ, శ్రీ వరహా లక్ష్మీనరసింహ హోమం సింహాచలం దేవస్థానం పూర్వపు ప్రధాన అర్చకులు గొడవర్తి గోపాల కృష్ణాచార్యులు, బంకుపల్లి శ్రీరాములాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్వామివారికి వెంకడి కవచ అలంకరణ, అమ్మవారికి వెండి చీర అలంకరణ అనంతరం రత్నాకర్, అచ్యుత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. అనంతరం శ్రీ వరహా లక్ష్మీనరసింహ స్వామివారికి దాడి రత్నాకర్, అచ్యుత దంపతుల సమక్షంలో స్వర్ణ సంపెంగ పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సింహాచలం దేవస్థానంలో మాదిరిగానే ఇక్కడ కూడా ప్రతీ లక్ష్మీవారం శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామివారు వెండి కవచ అలంకరణలో దర్శనమిస్తారని, అలాగే ప్రతీ లక్ష్మీవారం బంగారు సంపెంగలతో స్వామివారు దర్శనమిస్తారని దాడి రత్నాకర్ తెలియజేశారు. అలాగే కాండ్రేగుల శ్రీరామ్, సంతోషి కుమారి దంపతుల



విరాళంతో ఏర్పాటు చేసిన ఈశాన్య సింహద్వారాన్ని ప్రారంభించారు. అలాగ మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని దాడి రత్నాకర్ చేతులమీదుగా ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు, ఉమ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జీవీఎంసీ 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమాభాస్కర్, కాండ్రేగుల శ్రీరామ్, మాజీ కౌన్సిలర్ పెతకంశెట్టి జగన్మోహన్, యల్లపు సత్యనారాయణ, ఆళ్ల రాంబాబు, మద్దాల కృష్ణ, కొణతాల శివరామకృష్ణ. కటారి దేముడు, రేబాక ఇంద్రకుమార్, చంటి, వరహాలక్ష్మి నరసింహస్వామి వమాలధారణ భక్తులు కాండ్రేగుల బుజ్జి, బొడ్డే రాజేష్, దాడి బాలకృష్ణ, దొడ్డి సత్యనారాయణ, దొడ్డి అప్పారావు, విల్లూరి రామారావు, విల్లూరి రాజేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు పండించిన కాఫీ పంటలను
# గిరిజన సహకార సంస్థకే విక్రయించాలి

**- ప్రైవేటు సంస్థలకు దళారులకు విక్రయించి మోసపోవద్దు**

**- జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ జి సురేష్ కుమార్!**

**పెదబయలు, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో గల కాఫీ రైతులందరూ పండించిన కాఫీ పంటను జిసిసి సంస్థకు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పెదబయలు మండలంలో పర్యటించి మండల కేంద్రంలో గల జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని పరిశీలించారు సమస్త సిబ్బందితో సమావేశం అనంతరం సీకారి పంచాయతీ లబ్బారి గ్రామ%శీ% లో కాఫీ రైతులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు .అనంతరం రైతులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ గిరిజనుల కోసమే కార్పొరేషన్ ఏర్పడిందని గిరిజనులు గిరిజన సహకార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకొని మీరు పండించిన పంటలను సహకార సంస్థకు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కాఫీ రైతులు పండించే కాఫీ పంటలతో పాటు వివిధ పసుపు రాజ్మా చింతపండు తదితర పంటలను జిసిసి కొనుగోలు చేస్తుందని రైతులందరూ సమస్త కు విక్రయించాలని ఆయన సూచించారు. దళారులు కాఫీతో పాటువివిధ పంటలను కొనుగోలు చేసేందుకు అధిక గిట్టు బాటు ధరకల్పిస్తున్నట్లు ఏరాచూపి తూనికలలో మోసల కు పాల్పడతారని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈరోజు అరకు వేలీ కాఫీ రైతులు పండించిన పంటకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి గుర్తింపు రావడానికి ప్రధాన కారణం గిరిజన సహకార సంస్థతో పాటు ఐటీడీఏ అని గుర్తు చేశారు గిరిజన సహకార సంస్థ పర్చుమెంట్ కాఫీ దర 280రూ, చెర్రీ కాఫీ ధర 145రూ ప్రకటించడం జరిగిందని రైతులకు



వివరించడం జరిగింది రైతులు పండించిన కాఫీ పంటలకు కొనుగోలు చేసేందుకు స్థానిక సేల్స్ మెన్లు మీ వద్ద వచ్చి కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. త్వరలో రాజ్మా ,పసుపు, చింతపండు, ధర లుకూడా ముందుగానే ప్రకటిస్తా మన్నారు పెదబయలు ముంచం పుట్టు మండలాల 20 మందికాఫీ రైతులకు తర్పలిన్ కవర్స్ పంపిణీ చేశారు, కాఫీ రైతుల అవగాహన సమావేశం సంపూర్ణంగా విజయవంతం అయింది. కాఫీ రైతులకు పంట తీసే అప్పుడు జరిగే ప్రమాదాలు కొరకుఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కాఫీ రైతులు ఎండీకు కోరారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు పాడేరు జి సి డి ఎం డిప్ప సింహాచలం, కాఫీ కొనుగోలు సీనియర్ మేనేజర్ టి శ్రీనివాస్, పెదబయలు జిసిసి మేనేజర్ వి గాసి, ముంచంగి పుట్ మండల జిసిసి మేనేజర్. చెట్టి మోహన్ రావు, పెదబయలు గ్యాస్ గోదాం మేనేజర్ పీ చంద్రశేఖర రావు, పెదవేలు మండల డిఆర్డిపోల్ సేల్స్ మేన్లు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎం.సి.ఏ.బీచ్ రోడ్డులో ఆంధ్ర బాక్సింగ్ పోటీలు



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి నిర్వహిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టి నరోజు సందర్భంగా ఈ నెల 19,20,21 జరిగే ఆంధ్ర బాక్సింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు విశాఖ వై.ఎం.సి.ఎ బీచ్ రోడ్ వద్ద జరగను న్నాయి. ఈ బాక్సింగ్ పోటీలు విజేతలకు ఇచ్చే ట్రోఫీని విశాఖపట్నం , విజయ నగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జ్ వైవీ సుబ్బారెడ్డి ఇంటివద్ద సుబ్బారెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి సి స చైర్ పర్సన్ శోభ స్వాతి రాణి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి , జె సి ఎస్ పార్వతీపురం జిల్లా ఇంఛార్జి గణేష్, ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అమ్మోరు, స్టేట్ కోచ్ వాసు,జాయింట్ సెక్రటరీ సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలమాంబ అమ్మ వారి ఉత్సవంలో పాల్గొన్న సిరి సహస్ర



**విజయనగరం టౌన్, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** విజయనగరం స్థానిక లంకాపట్నంలో జరుగుతున్న వద్దే పాలమాంబ అమ్మవారి ఉత్సవంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్మన్ వై ఎస్ ఆర్ సి పీ జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ఉత్సవంలో జరుగుతున్న ఘటాలు ఊరే గింపు కార్యక్రమంలో పాల్గొని స్థానిక భక్తులతో కలిసి వద్దే పాలమాంబ అమ్మ వారిని గురువారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక లంకాపట్నం ప్రజ లు సిరి సహస్రకు మేల తాలాలతో పూల మాలలతో సిరి సహస్రకు భ్రమ్మరథం పలుకుతూ ఘన స్వాగతం పలికారు. జిల్లా ప్రజలకు సకల శుభాలు ఆయుర్ ఆరో గ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పిల్లలు పలు దళిత సంఘాల నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉప అధ్యక్షులు తోట వాసు, సోము అప్పారావు, మజ్జి ప్రసాద్,శివ జగదీష్ తదితర సభ్యులు పాల్గొన్నారు

## విమానాశ్రయ పనులను పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి



భోగాపురం, విజయనగరం బ్యూరో, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ గురువారం సాయంత్రం పరిశీలించారు. మొత్తం 9 జోన్ల పరిధిలో విమానాశ్రయం, రన్ వే ప్రాంతం, వర్క్ షాప్, కాంక్రీట్ ప్లాంట్, పరిపాలనా భవనం, ట్రంపెట్ రహదారిని నిర్మించే ప్రాంతాలను సందర్శించారు. భూమిని చదును చేస్తున్న పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను, మ్యాప్ లను పరిశీలించారు. నిర్మాణ పనులు గురించి జీఎమ్మార్ అధికారులు రామరాజు, కోటేశ్వరరావు, ఎల్.అండ్ టి ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, రహదారుల నిర్మాణం గురించి కలెక్టర్ ఆరా తీశారు. రాత్రి పగలు పనులు జరుగుతున్నాయని, జనవరి నెలాఖరులోగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వివరించారు. ఈ పర్యటనలో ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, తాసిల్దార్ సిహెచ్ బంగార్రాజు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి చేను కుప్ప దగ్ధం



**మెళియాపుట్టి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలోని పద్ద గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కౌలు రైతు మజ్జి పద్మనాభం కి చెందిన ఒక ఎకరా 20 సెంట్లు సంబంధించిన వరి చేను కుప్ప దగ్ధమైంది. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందని విషయం తెలియ రాలేదు. సంఘటనా స్థలాన్ని రెవిన్యూ సిబ్బంది గురువారం సందర్శించారు. సుమారు 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందనిఅంటున్నారు. చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి అయిందని బాధితుడుకన్నీరు మున్నీరు అయ్యాడు.

## అంగన్వాడీ ల ఆందోళన కు కాంగ్రెస్ మద్దతు ఉంటుంది: శంకర్



**నక్కపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధి లో కోటవురట్ల, ఎస్. రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమ్మె మూడోరోజుకు చేరుకుంది. స్థానిక సీడీపీవో కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేడేటి శంకర్ వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తల న్యాయమై న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టిస్తున్న వైకాపా, అంగన్వాడి సమస్యలను పరిష్కరించడం లేదనీ వారికి ఇవ్వాల్సిన వేతనాలు చెల్లించడం లేదనీ తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో ఓ సాధారణ డ్వాక్రా మహిళలను ఎమ్మెల్సీగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దనీ, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యను పరిష్కరించడంతోపాటు అంగన్వాడీల నుంచే ఒకరిని ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గా రాణి, యూనియన్ నాయకులు బి. సుబ్బలక్ష్మి, పి. రమణమ్మ, ఐ. కవిత, కె. నూకరత్నం, వై.సత్యవణి, విజియ, వెంకటలక్ష్మి, చిన్నమ్మ, పుష్ప, గంగ తదితరులు పాల్గొన్నారు

## ఇంధన పొదుపుపై అవగాహనతో ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



**అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రజలందరూ ఇంధన పొదుపుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా విద్యుత్ శాఖ వారు ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫ్రిడ్జ్, గీజర్, ఏసీ వాడకంలో ఇంధన పరిరక్షణ చిట్కాలను అందరూ తప్పక అనుసరించాలన్నారు. పెరుగుతున్న జనాభా, పరిశ్రమలతో పాటు దేశంలో విద్యుత్ వాడకం పెరుగుతూ వస్తుందన్నారు. మనం ఆదా చేసి భావితరాల వారికి ఇంధనం అందించడంతోపాటు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఏపిఈపిడిసిఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీరు ఎల్. మహేంద్ర నాథ్ మాట్లాడుతూ పొదుపు వారోత్సవాలలో భాగంగా 15వ తేదీన స్వయం సహాయక మహిళా బృందాలకు ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటింగ్, గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని, 16వ తేదీన జిల్లావ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 17వ తేదీన విద్యుత్ పొదుపు ఆవశ్యకత-నూతన సాంకేతిక విజ్ఞానం అనే అంశంపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాపులు నిర్వహిస్తున్నట్లు, 18వ తేదీన కార్యాలయాల్లో అవగాహన 19వ తేదీన గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ఇంధన పొదుపు పై ప్రదర్శనలు జరుగుతాయని, విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై నిర్వహించిన పోటీలలో విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతుల ప్రదానం చేపడుతుందని తెలిపారు. అనంతరం ర్యాలీ అనకాపల్లి రింగురోడ్డు వరకు కొనసాగింది. అనకాపల్లి డిఈఈ కే. రాజశేఖర్, కసింకోట డిఈఈ ఎస్.రామకృష్ణ జిల్లాలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.